కళాకృతులతో జీవనోపాధి పొందొచ్చు

కలెక్టర్ జితేష్ పాటిల్

చంద్రుగొండలో వెదురు ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

చంద్రుగొండ, నవంబర్ 22: వెదురు ఉత్పత్తులతో వివిధ రకాల కళాకృతులను తీర్చిదిద్దితే.. వాటిని మార్కెట్‌లో విక్రయించి జీవనోపాధి పొందవచ్చని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బెండాలపాడు గ్రామంలోని వెదురు ఉత్పత్తుల కేంద్రాన్ని శుక్రవారం సందర్శించిన కలెక్టర్.. వెదురు ఉత్పత్తులతో కళాకృతులను తీర్చిదిద్దుతున్న ఆదివాసీ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వెదురు మొక్కలు, చెట్లను విరివిగా పెంచడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వెదురు కళాకృతులను తయారు చేయడంలో మెళకువలు నేర్చుకొని యువత ఉపాధి పొందవచ్చని అన్నారు. అలాగే, కనకగిరి గుట్టల్లో కాకతీయుల కట్టడాలు ఎంతో అందంగా ఉన్నాయని, ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందటానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఎన్‌రోల్‌మెంట్ సీఈవో జయశ్రీ, హైదరాబాద్ వెదురు ఉత్పత్తుల కేంద్రం బాధ్యుడు శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రావణ్, ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణి, ఏపీఎం సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తిచేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 : జిల్లాలోని విద్యాసంబంధిత రిపోర్టులను ఎంఈవోలు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. స్థానిక ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ ప్రగతిని తెలియజేసే ప్రతి రిపోర్టును ఇచ్చిన గడువులో పూర్తి అయ్యేలా బాధ్యత వహించి మండలంలోని ప్రతి పాఠశాల హెచ్ఎంచే అప్‌డేట్ చేసే విధంగా ఎంఈవోలు చూడాలని సూచించారు. డిసెంబర్ 3న జరిగే ఎన్ఏఎస్ పరీక్ష విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

'గిరిజన' విద్యాసంస్థల బాధ్యుల సమావేశంలో ఐటీడీఏ పీవో

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, నవంబర్ 22: గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని విద్యాసంస్థల్లో వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల హెచ్ఎంలు, వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు, సబ్జెక్టు టీచర్లు, ఫ్యాకల్టీతో ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమై సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో భోజనం అందించాలని; ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆహార పదార్థాలను తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో నాణ్యత లేని ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నందున ఇక్కడ అలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై టీచర్లకు డిప్యూటేషన్లు, బదిలీలు కోరుకున్న చోటకు ఉండవని స్పష్టం చేశారు. ఈ నాలుగు నెలలూ పిల్లల చదువుపై మరింతగా దృష్టి పెట్టాలని స్పష్టంచేశారు. ఎస్సీఆర్‌పీలు జీపీఎస్ పాఠశాలల పర్యవేక్షణ పకడ్బందీగా చేయాలని, ఏటీడీవోలు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. డీడీ మణెమ్మ, ఆర్సీవో నాగార్జునరావు, డీఎంజీసీ సమ్మయ్య, ఏసీఎంవో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

ఎస్పీ రోహిత్‌రాజు

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

అశ్వారావుపేట, నవంబర్ 22: పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని స్థానిక పోలీస్ అధికారులను ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశించారు. అవసరమైతే న్యాయాధికారులు, ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. అధికారులతో మాట్లాడుతూ.. సరిహద్దు పోలీస్ స్టేషన్ అయినందున విధి నిర్వహణలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని పరిశీలించారు. ఎస్‌బీ సీఐ నాగరాజు, సీఐ కరుణాకర్, ఎస్సైలు యయాతి రాజు, శివరామకృష్ణ, సాయి కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, నవంబర్ 22 : రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న మాలోతు లచ్చా(40)ను ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మృతిచెందిన ఘటన మండలంలోని కేశవాపురంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న లచ్చా కేశవాపురం వద్ద ఇంటికి వెళ్లేందుకు రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో పాల్వంచ నుంచి వేగంగా భద్రాచలం వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఓటరు నమోదుకు మరో అవకాశం

చుంచుపల్లి, నవంబర్ 22 : ఓటరు నమోదులో తప్పులు లేకుండా చూడాలని తహసీల్దార్ కృష్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బీఎల్‌వోలకు సూచించారు. శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్ష

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 22 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ కోసం జరిగే ప్రవేశ పరీక్ష ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని డీఈవో వెంకటేశ్వరచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 784మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మాజీ మంత్రులకు 'దిండిగాల' సన్మానం

హరీశ్‌రావును సన్మానిస్తున్న దిండిగాల

ఇల్లెందు, నవంబర్ 22: ఖమ్మం జిల్లా పర్యటనకు శుక్రవారం వచ్చిన బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, గంగుల కమలాకర్‌ను పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ ఖమ్మంలో కలిశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటి వద్ద వారికి శాలువాలు కప్పి సన్మానించారు.

హరీశ్‌రావును కలిసిన రాజు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు బొకే ఇస్తున్న రాజుగౌడ్

పాల్వంచ, నవంబర్ 22 : ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

క్రీడాకారులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం..

జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి

గీత హర్షిణిని అభినందిస్తున్న పరంధామరెడ్డి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 : వచ్చే నెల 2 నుంచి 7వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్.గీత హర్షిణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్, పీడీ రవి ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరేష్, పీడీ రెజ్లింగ్ కోచ్ రవి, ఆఫీస్ సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను విడిచిపెట్టేది లేదు

డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 22 : చట్ట విరుద్ధంగా వ్యవహరించే అసాంఘిక శక్తులపై నిఘా ఏర్పాటు చేసి కఠినచర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కూలీలైన్ ఏరియాలో 'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 250 ఇండ్లలో సోదాలు నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేసి, రూ.2,400 జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఇద్దరు బెల్టుషాపు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని రూ.14 వేలు విలువ చేసే మద్యం సీసాలను సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో త్రీ టౌన్ సీఐ కాగితోజు శివప్రసాద్, వన్‌టౌన్ సీఐ ముప్పారపు కరుణాకర్, చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇదుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బోగస్టా ప్రకారం యాచన్నందింకే తెలుపుగు. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని 1). **తామరపు ఇళ్కయ్య**, W/o. **సత్యనారాయణ**, **వయస్సు :** 24 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** ఇ.నెం. 3-110, డైవర్స్ కాలనీ, అశ్వారావుపేట, అశ్వారావుపేట మం॥ ఖమ్మం జిల్లా. 2). **మేకా నిరాకరీబాబు**, S/o. **బుదగయ్య**, **వయస్సు :** 22 సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం:** ఇ.నెం. 10-11, బంటీ సుబ్రమణ్యనగర్, అశ్వారావుపేట, అశ్వారావుపేట మం॥, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనైనా ఎటువంటి జప్తులు వార్జీలు, కైయములు, తనఖాలు అభ్రిమెంటులు, కోర్టు వివాదములు తలిరత అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి పచ్చ అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి 1: మనలో **1వ వారు అయిన తామరపు ఇళ్కయ్య, భర్త. సత్యనారాయణ** గారికి వెందచలసిన వాటా వివరములు : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, అశ్వారావుపేట మండల పరిషత్, అశ్వారావుపేట గ్రామ పంచాయితీ, అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా వున్న నివేశన స్థల సర్వే నెం. 1171 మింజమలే 146 చ॥గ॥లు మరియు అందు నిర్మింది వున్న మూడు గదుల పెంకుటిల్లు, లెట్రిన్, బాత్‌రూమ్, కరెంటు సర్వీసు నెం.545, మూడు వైపుల ప్రహరీ గోడ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం: 3717/2016,** గల దక్షిణం వైపు గల మంగళూరు పెంకుటిల్లుకు హద్దులు : **తూర్పు:** రెండు గజముల వెడల్పు గల దారి, ఆస్తి కొలత 26 అడుగులు, **దక్షిణము :** తామళ్ళ అబ్రహం గారి భూమి, ఆస్తి కొలత 48.6 అడుగులు, **పడమర :** రెండు గజముల వెడల్పు గల దారి, ఆస్తి కొలత 27 అడుగులు, **ఉత్తరం :** మనలో 2వ వారి వాటాకు రాబడిన మంగళూరు పెంకుటిల్లు, జాయింట్ గోడ, ఆస్తి కొలత 50 అడుగులు.
షెడ్యూలు ఆస్తి 2: మనలో **2వ వారు అయిన మేకా నిరాకరబాబు, తండ్రి. బుదగయ్య** గారికి వెందచలసిన వాటా వివరములు : పాత ఇ.నెం. 10-11, కొత్త ఇ.నెం. 3-124, జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, అశ్వారావుపేట మండల పరిషత్, అశ్వారావుపేట గ్రామ పంచాయితీ, అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా వున్న నివేశన స్థల సర్వే నెం. 1171 మింజమలే 146 చ॥గ॥లు మరియు అందు నిర్మింది వున్న మూడు గదుల పెంకుటిల్లు, లెట్రిన్, బాత్‌రూమ్, కరెంటు సర్వీసు నెం.01667, మూడు వైపుల ప్రహరీ గోడ యుక్తముగా, **డాక్యుమెంట్ నెం: 3717/2016,** గల ఉత్తరం వైపు గల మంగళూరు పెంకుటిల్లుకు హద్దులు : **తూర్పు:** రెండు గజముల వెడల్పు గల దారి, ఆస్తి కొలత 26 అడుగులు, **దక్షిణము:** మనలో 1వ వారి వాటాకు రాబడిన మంగళూరు పెంకుటిల్లు, జాయింట్ గోడ, ఆస్తి కొలత 48.6 అడుగులు. **పడమర :** రెండు గజముల వెడల్పు గల దారి, ఆస్తి కొలత 27 అడుగులు, **ఉత్తరం:** మాగంటి సుజాత గారి భూమి. ఆస్తి కొలత. 50 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కొత్త బొగ్గు గనుల ఏర్పాటుకు వినతి

మణుగూరు టౌన్, నవంబర్ 22: సింగరేణి మణుగూరు ఏరియా మనుగడ కోసం కొత్త బొగ్గు గనుల ఏర్పాటుకు, ఉన్న గనుల విస్తరణకు కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌కు ఇప్టూ నాయకులు శుక్రవారం వినతిపత్రాలు ఇచ్చారు. కోటేశ్వరరావు, హుమాయున్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

పర్ణశాల, నవంబర్ 22: పర్ణశాల ప్రధాన రహదారికి తహసీల్దార్ అశోక్ కుమార్ శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్తం..

నేడు విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేట, నవంబర్ 22: సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిస్కం ఏడీఈ వెంకట రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, వినాయకపురం, నారంవారిగూడెం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 11:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

చేపపిల్లలు పంపిణీ

దుమ్ముగూడెం, నవంబర్ 22: మండలంలోని గంగోలు చెరువుకు 31,800; నల్లబెల్లి చెరువుకు 37,500 చేప పిల్లలను మత్స్య సొసైటీలకు మత్స్య శాఖ అధికారి ఎండి.ఇంతియాజ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రాంబాబు

ములకలపల్లి, నవంబర్ 22: సీపీఎం మండల కార్యదర్శిగా ముదిగొండ రాంబాబును శుక్రవారం మాదారం గ్రామంలో జరిగిన మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

దుమ్ముగూడెం, నవంబర్ 22: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని కన్వీనర్ కణితి రాముడు, కో-కన్వీనర్ ఎండి.జానీపాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, డివిజన్ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, సాగి శ్రీనివాసరాజు పాల్గొంటారని పేర్కొన్నారు.

అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ

మణుగూరు టౌన్, నవంబర్ 22: మండలంలోని సీ టైప్ దగ్గర ఉన్న బాల వెలుగులోని అనాథ పిల్లలకు బీటీపీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ బాధ్యులు శుక్రవారం స్వెట్టర్లు, దుప్పట్లను సమకూర్చారు. వీటిని బీటీపీఎస్ సీఈ బిచ్చన్న పంపిణీ చేశారు.

కరపత్రం ఆవిష్కరణ

అశ్వారావుపేట, నవంబర్ 22: ఈ నెల 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు శుక్రవారం సీపీఐ-ఎమ్ఎల్ (మాస్‌లైన్) కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. బుడితి చిరంజీవి నాయుడు, గోకినపల్లి ప్రభాకర్, ముత్యాలు, రామకృష్ణ పాల్గొన్నారు.

నాగుల్ మీరా దర్గా సందర్శన

ఇల్లెందు, నవంబర్ 22: ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువ టూరిజం క్లబ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం మండలంలోని సత్యనారాయణపురంలోగల నాగుల్ మీరా దర్గాను సందర్శించారు. అక్కడ శ్రమదానం నిర్వహించారు. క్లబ్ కన్వీనర్ శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

భద్రాచలం, నవంబర్ 22: నాకాస పురుగు మండుల కంపెనీ సేల్స్ మేనేజర్ అనిల్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆయన కుటుంబానికి కంపెనీ రీజనల్ మేనేజర్ వెంకటరెడ్డి శుక్రవారం రూ.4లక్షల ఆర్థిక సాయం అందించారు. స్థానిక వ్యాపారి సత్తిరాజు, కంపెనీ ఉద్యోగులు రవి, పొలిశెట్టి రాజు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలం, నవంబర్ 22: డిసెండబర్ 1న జరగనున్న 'మాలల సింహ గర్జన' వాల్ పోస్టర్‌ను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ శుక్రవారం భద్రాచలంలో ఆవిష్కరించారు. నాయకులు రమేష్‌బాబు, సుందర్‌రావు, చిరంజీవి, సీతారాములు, శనిగిరి చిట్టిబాబు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ కమిటీ నియామకం

భద్రాచలం, నవంబర్ 22: బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ శుక్రవారం నియమించారు. అధ్యక్షుడిగా కొండా చరణ్‌ను, మరి కొందరిని సభ్యులుగా నియమించి నియామక పత్రం అందజేశారు. నాయకులు తడికల శివకుమార్, గంధం మల్లికార్జున రావు, స్టాలిన్, వినోద్, కొప్పుల నారాయణ పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన సదస్సు

భద్రాచలం, నవంబర్ 22: వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. స్థానిక ఎంవీఐ కార్యాలయంలో వాహనదారులకు ఆయన శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని కోరారు.

రేపు మున్నూరుకాపు వన సమారాధన

ఇల్లెందు, నవంబర్ 22: ఈ నెల 24న మున్నూరుకాపు కార్తీక వన సమారాధన ఉంటుందని బాధ్యులు దిండిగాల రాజేందర్, పింగళి నరేష్ చెప్పారు. ఇల్లెందులో శుక్రవారం సమావేశంలో మాట్లాడుతూ.. లలితాపురం సమీపంలోని మామిడి తోటలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇతర బాధ్యులు పాలెపు ఆనంద్, కలవల సుధాకర్, పగడాల చందు, పెద్దినేని రామకృష్ణ, ప్రేమ్, అనిల్ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

పర్ణశాల, నవంబర్ 22: గోపాలమిత్ర గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని దుమ్ముగూడెం పశు వైద్యశాల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో శుక్రవారం డాక్టర్ లిఖిత నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. చర్ల పశు వైద్యురాలు సుధారాణి, జిల్లా గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మణ్, గోపాలమిత్రలు నరేష్ పాల్గొన్నారు.

ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావుకు నివాళి

చంద్రుగొండ, నవంబర్ 22: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ రేంజర్ చలమల శ్రీనివాసరావు ద్వితీయ వర్ధంతిని మండలంలోని బెండాలపాడులోగల చలమల శ్రీనివాసరావు స్మృతి వనంలో రేంజర్ ఎల్లయ్య, అధికారులు, సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు.

26న కలెక్టరేట్ ముట్టడి

దమ్మపేట రూరల్/టేకులపల్లి/ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి/ఆళ్ళపల్లి/ పాల్వంచ, నవంబర్ 22: కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 26న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు ఆయా పార్టీలు, సంఘాల నాయకులు చెప్పారు. దీనిని జయప్రదం చేయాలని శ్రేణులకు పిలుపునిస్తూ వారు శుక్రవారం జిల్లాలో పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు. దమ్మపేట రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం నాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, పిట్టల అర్జున్, మోరంపూడి శ్రీనివాసరావు, ధర్మా, ముత్యాలరావు; టేకులపల్లిలోని సీపీఐ కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బానోత్ ఊక్ల నాయక్, రాంచందర్ నాయక్, వీరబ్రహ్మాచారి, కడుదుల వీరన్న, నరసింహారావు, రాంచంద్; ములకలపల్లి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో నాయకులు కల్లూరి కిషోర్, రాంబాబు, రమేష్; అన్నపురెడ్డిపల్లి సమావేశంలో నాయకులు ఎస్‌కె.ఉమర్, పద్దం శ్రీను, పెద్ద వెంకన్న, గొర్ల రాంబాబు, నాగేశ్వరరావు, రాంబాబు; ఆళ్లపల్లి సమావేశంలో నాయకులు రేసు ఎల్లయ్య, బట్టు సురేష్ పాల్గొన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో విశ్వనాథం, రవికుమార్, నిమ్మల రాంబాబు, సాయిబాబా, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ శిక్షణా శిబిరం ప్రారంభం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టుకు శిక్షణా శిబిరం గురువారం ప్రారంభమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి 16 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఒకరిద్దరు శుక్రవారం రానున్నారని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న పోటీల్లో వీరు పాల్గొంటారు.

చలువాది ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

పాల్వంచ, నవంబర్ 22 : అనారోగ్య సమస్యతో బాధపడుతున్న పాల్వంచలోని వనమా కామేశ్వరికి వైద్యఖర్చుల నిమిత్తం పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్, చలువాది ట్రస్టు ఆధ్వర్యంలో రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 22 : కొత్తగూడెంలోని గణేష్ నర్సింగ్ హోంలో డాక్టర్ ఎం.బసంతి చేసిన ఆపరేషన్ విఫలమై కడుపులో నుంచి దారాలు వస్తున్నాయని మేదరబస్తీకి చెందిన బొమ్మోజు నాగమహేశ్వరి శుక్రవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్‌నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది జూన్‌లో డెలివరీ కోసం గణేష్ నర్సింగ్ హోంలో చేరిందని, ఆపరేషన్ చేసిన తర్వాత నెలరోజుల నుంచి కడుపునొప్పి వస్తుందని, అక్కడ గడ్డలు ఏర్పడ్డాయని సదరు డాక్టర్ బసంతిని సంప్రదించినట్లు పేర్కొంది. వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చిన అనంతరం ఒక కుట్టును కత్తిరించి ఏమీ లేదని ఇంటికి పంపించిందని పేర్కొన్నారు. ఆ తర్వాత నుంచి ఆపరేషన్ చేసిన చోట రంధ్రం ఏర్పడి చీము కారడంతోపాటు బయటికి దారాలు కూడా వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేసింది. ఆపరేషన్ వల్ల జరిగిన నష్టాన్ని డాక్టర్ బసంతికి వివరిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించి నాకు సంబంధం లేదంటూ బుకాయిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. తగిన విచారణ నిర్వహించి న్యాయం చేయాలని వేడుకుంటూ ఫిర్యాదు చేసింది.

నేడు ఆయుర్వేద వైద్యశిబిరం

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 22 : సింగరేణి